www.prajasakti.com

ప్రజాశక్తి

గురువారం 4 సెప్టెంబర్ 2025

5

చిత్తూరు



15వ ఆర్థిక సంఘం నిధులతో

ఎస్సీ, ఎస్టీ కాలనీల్లో మౌలిక వసతులు



సమావేశంలో మాట్లాడుతున్న జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్

ప్రజాశక్తి- చిత్తూరు అర్బన్: ఎస్సీ, ఎస్టీ కాలనీలలో వివిధ మౌలిక వసతులు కల్పన కొరకు 15వ ఆర్థిక సంఘం నిధులు ఖర్చు చేయాలని జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్ పేర్కొన్నారు. బుధవారం జడ్పీ కార్యాలయంలోని ఎన్టీఆర్ సమావేశం మందిరంలో జిల్లాలో 15 ఫైనాన్స్ నిధులపై వివిధ మండలాలలో ఎలాంటి అభివృద్ధి పనులు చేపడుతున్నారు. సంబంధిత ఎంపీడీవోలతో, పంచాయతీ రాజ్ శాఖ, ఆర్డబ్ల్యూఎస్ అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈకార్యక్రమంలో డిఆర్ఓ మోహన్ కుమార్, జడ్పీ సీఈవో రవిప్రకాష్, ఆర్డబ్ల్యూఎస్ ఎస్ఈ విజయ్ కుమార్, పంచాయతీరాజ్ శాఖ ఎస్సీఈ చంద్రశేఖర్ తదితరులు పాల్గొన్నారు. ఈసందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ మండలాలలో చేపట్టి పలు అభివృద్ధి పనులలో నాణ్యతగా ఉండాలని ఆదేశించారు. గ్రామాలలో చేపట్టే పలు అభివృద్ధి పనులు ఆయా గ్రామ సర్పంచులతో చర్చించి, అలాగే స్థానిక ప్రజాప్రతినిధులు దృష్టికి తీసుకుని పోయి పనులు చేపట్టాలని ఎంపీడీవోలను, ఎస్సీ, ఎస్టీ కాలనీలలో పలు అభివృద్ధి పనులు చేపట్టాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. గ్రామాలలో పాఠశాలలు, అంగన్వాడీ కేంద్రాలు, ఆరోగ్య ఉప కేంద్రాలు, కిచెన్ షెడ్లు, ఆరో ప్లాంట్లు, సిసి రోడ్లు ఇతర పనులు వివిధ మండలాలలో ఎలా అమలు చేస్తున్నారు ఆరా తీశారు. వెదురుకుప్పం మండలం, ఐరాల, తవణంపల్లి, శాంతిపురం, గుడిపాల, ఎంపీడీవోలను ఆరా తీశారు. 24-25 ఆర్థిక సంవత్సరంలో పంచాయతీరాజ్ శాఖ ఆధ్వర్యంలో 23 వర్కులు పెండింగ్లో ఉన్నాయని, 25-26 ఆర్థిక సంవత్సరానికి సంబంధించిన 119 వర్క్‌లో పెండింగ్లో ఉన్నాయని వాటిని త్వరితగతిగా పూర్తిచేయాలన్నారు. రెండు లక్షల లోపల ఉన్న పిఆర్ శాఖ పనులను త్వరితగతిన పూర్తిచేయాలన్నారు. అనంతరం ఆర్డబ్ల్యూఎస్ శాఖ ఆధ్వర్యంలో ఎస్సీ, ఎస్టీ కాలనీల ప్రజలకు సురక్షితమైన తాగునీరు అందజేయాలన్నారు. బంగారుపాళ్యం మండలానికి సంబంధించి 4 యూనిట్ల పనులకు గాను రూ.9 లక్షలు, చిత్తూరు మండలానికి 4 యూనిట్ల పనులకు గాను రూ.16.35 లక్షలు, గంగాధర నెల్లూరు మండలానికి 6 యూనిట్ల పనులకు గాను రూ.20 లక్షలు, గుడిపాల మండలానికి 6 యూనిట్ల పనులకు గాను రూ.23.75 లక్షలు, గుడుపల్లి మండలానికి 5 యూనిట్ల పనులకు గాను రూ.20 లక్షలు, ఐరాల మండలానికి 5 యూనిట్ల పనులకు గాను రూ.14.29 లక్షలు, కార్వేటి నగరం మండలానికి 1 యూనిట్ పనులకు గాను రూ.0.60 లక్షలు, నింద్ర మండలానికి 4 యూనిట్ల పనులకు గాను రూ.19.80 లక్షలు, పాలసముద్రం మండలానికి 6 యూనిట్ల పనులకు గాను రూ.29.40 లక్షలు, పులిచెర్ల మండలానికి 6 యూనిట్ల పనులకు గాను రూ.16.08 లక్షలు, రామకుప్పం మండలానికి 15 యూనిట్ల పనులకు గాను రూ.56.92 లక్షలు, ఎస్ఆర్ పురం మండలానికి 6 యూనిట్ల పనులకు గాను రూ.16.50 లక్షలు, తవణంపల్లి మండలానికి 5 యూనిట్ల పనులకు గాను రూ.20 లక్షలు, వెదురుకుప్పం మండలానికి 1 యూనిట్ల పనులకు గాను రూ. 2.10 లక్షలు, విజయపురం మండలానికి 8 యూనిట్ల పనులకు గాను రూ. 22.90 లక్షలు, యాదమరి మండలానికి 7 యూనిట్ల పనులకు గాను రూ. 17.50 లక్షలతో మొత్తం జిల్లాలో 89 యూనిట్ల పనులకు గాను 305.19 లక్షల విలువతో పనులు జరిగాయని కలెక్టర్ తెలిపారు. తాగునీటి పనులు ఆమోదం పొందిన మొత్తం 626 పనులకు రూ. 21.09 కోట్లు అంచనా వ్యయంతో 338 పనులు పూర్తి అయ్యాయని, పిఆర్ పనులకు సంబంధించి ఆమోదం పొందిన మొత్తం 438 పనులు రూ. 26.22 కోట్లు అంచనా వ్యయంతో 216 పూర్తయిన పనులు రూ. 8.70 కోట్లతో పూర్తి చేసి మొత్తం ఆమోదం పొందిన మొత్తం పనులు 1064 గాను 554 పనులు 18.63 కోట్లతో పూర్తి చేయడం జరిగిందని తెలిపారు. జడ్పీ డిప్యూటీ సీఈవో వెంకటనారాయణ, వివిధ మండలాల ఆర్డబ్ల్యూఎస్ ఇంజనీర్లు, ఎంపీడీవోలు, పంచాయతీరాజ్ శాఖ ఇంజనీర్లు పాల్గొన్నారు.

ఉమ్మడి చిత్తూరు జిల్లాలో 'సిట్ 'తనిఖీలు

- చెవిరెడ్డికి చెందిన పలు డాక్యుమెంట్లు స్వాధీనం..
- చిత్తూరులో విజయానంద రెడ్డి ఇంట్లో సోదాలు..

ప్రజాశక్తి - చిత్తూరు అర్బన్, తిరుపతి సిటీ: లిక్కర్ కేసులో స్పెషల్ ఇన్విట్యూషన్ టీం (సిట్) దూకుడు పెంచింది.. చిత్తూరు, తిరుపతి జిల్లాలో చంద్రగిరి మాజీ ఎమ్మెల్యే చెవిరెడ్డి భాస్కర్ రెడ్డికి సంబంధించిన స్నేహితులు, బంధువుల ఇళ్లలో సోదాలు నిర్వహించారు. చిత్తూరులోని చెవిరెడ్డి మోహిత్ రెడ్డికి చెందిన ఇన్ఫ్రా కంపెనీలో, బీవీరెడ్డి కాలనీ, నలందా నగర్, నిఖిలానంద అపార్ట్మెంట్లోని కార్యాలయంలో సిట్ తనిఖీలు చేపట్టింది. హైదరాబాద్ గచ్చిబౌలిలోని ప్రశాంతి హిల్స్‌లో ఫ్లాట్ నెంబర్ 35లో చెవిరెడ్డి మోహిత్ రెడ్డికి చెందిన కంపెనీలోను తనిఖీలు నిర్వహించగా సిట్ తనిఖీల్లో ఆసక్తికర అంశాలు బయటపడుతున్నాయి. వరుస తనిఖీల్లో డొల్ల కంపెనీలు వివరాలు బయటపడుతున్నాయి. రికార్డుల్లో ఉన్న కంపెనీ పేరు వేరు... భౌతికంగా ఉన్న కార్యాలయం మరొకటి, లిక్కర్ స్కాంలో నిందితుల లింకులను, చైన్‌ను బండారం బట్టబయలైంది.

చెవిరెడ్డికి చెందిన చాముండి ఇన్ఫ్రా కంపెనీ లోనూ సోదాలు చేశారు. తిరుపతి రూరల్ మండలం తుమ్మలగుంటలోని చెవిరెడ్డి సొంత ఇంటిలో 20 మంది సిటీ సిబ్బందితో బుధవారం తెల్లవారు జామున 4 గంటలకు తనిఖీలు నిర్వహించారు. ఈ కేసులో ఇప్పటికే చెవిరెడ్డిని అరెస్ట్ చేసిన సిట్, తాజా సోదాలతో మరింత ఆధారాలు సేకరించారు. కొన్ని డాక్యుమెంట్లను, ఎలక్ట్రానిక్ పరికరాలను, కొన్ని కీలకమైన ఆధారాలను స్వాధీనం చేసుకున్నారు. 2024 ఎన్నికల్లో వైసిపి చిత్తూరు నుంచి పోటీచేసిన విజయానంద్ రెడ్డి ఇంటిలో కూడా సోదాలు నిర్వహించారు. లిక్కర్ కేసులో చెవిరెడ్డి ఏ-38గా ఉన్న విషయం తెలిసిందే. గతంలో బెంగళూరు విమానాశ్రయంలో శ్రీలంకకు వెళ్లేందుకు ప్రయత్నిస్తుండగా అతన్ని సిట్ అరెస్ట్ చేసింది. అతనితో పాటు వెంకటేష్ నాయుడుని కూడా అరెస్టు చేశారు. తాము బిజినెస్ కోసం వెళ్తుంటే అరెస్టు చేశారని చెవిరెడ్డి అప్పట్లో సిట్‌పై విరుచుకపడ్డారు. సిట్ వర్గాల సమాచారం మేరకు మద్యం కుంభకోణంలో సుమారు రూ.250 నుంచి 300 కోట్ల నగదు ఎన్నికల ఖర్చుల కోసం రాజ్



చిత్తూరులోని విజయానంద రెడ్డి ఇంట్లో సిట్ తనిఖీల దృశ్యం

కాసిరెడ్డి ద్వారా చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి ద్వారా చెలామణి అయినట్లు విచారణలో తేలినట్లు తెలుస్తుంది. 2024 ఎన్నికల సమయంలో జగ్గయ్యపేట మండలంలోని గరికపాడు చెక్‌పోస్ట్ వద్ద రూ.8 కోట్ల రూపాయల నగదు స్వాధీనం చేసుకున్న ఘటన ఈ కేసులో కీలక ఆధారంగా మారింది. సిట్ ఇప్పుడు ఈ సోదాల ద్వారా ఆర్థిక లావాదేవీలకు సంబంధించిన మరిన్ని ఆధారాలను సేకరించే పనిలో నిమగ్నమైనారు.

అదే సమయంలో, చిత్తూరులోని వైసీపీ ఇంచార్జ్ విజయానంద్ రెడ్డి నివాసంలోనూ సిట్ సోదాలు చేపట్టింది. ఈ కేసులో విజయానంద్ రెడ్డి పాత్రపై సిట్ అనుమానాలు వ్యక్తం చేస్తోంది. అతని ఇంట్లో డాక్యుమెంట్లు, ఫైనాన్షియల్ రికార్డులు, ఎలక్ట్రానిక్ డివైస్లను సిట్ బందం పరిశీలిస్తోంది. విజయానందరెడ్డి గత ఎన్నికల్లో చిత్తూరు నుంచి పోటీ చేశారు. ఆయనపై ఎర్రచందనం స్మగ్లింగ్ కేసు కూడా నడుస్తోంది. ఈ నేపథ్యంలో మద్యం కుంభకోణంలో విజయానంద్ రెడ్డి సంబంధాలను బయటపెట్టే అవకాశం ఉందని అధికారులు భావిస్తున్నారు. సిట్ ఈ కేసులో మరింత లోతుగా విచారణ జరుపుతోంది. చెవిరెడ్డి, విజయానంద్ రెడ్డిల నివాసాల్లో సేకరించిన ఆధారాలను విశ్లేషించి, వారి ఆర్థిక లావాదేవీలను పరిశీలిస్తోంది. ఈ సోదాలు కేసులో కీలక మలుపు తీసుకురావచ్చని, ఇతర రాజకీయ నాయకులు, అధికారుల పాత్ర కూడా బయటపడవచ్చని సిట్ వర్గాలు తెలిపాయి. త్వరలో మరో అనుబంధ చార్జిషీట్ను సిట్ దాఖలు చేసే అవకాశం ఉంది.

జిల్లాలో ఎరువుల కొరత లేకుండా చర్యలు



ప్రజాశక్తి- చిత్తూరు (యాదమరి): జిల్లాలో ఎరువుల అక్రమ నిల్వ, అక్రమ తరలింపులపై ప్రత్యేక నిఘాపెట్టి పారదర్శకంగా ఎరువుల సరఫరాకు అన్ని చర్యలు తీసుకున్నామని జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్ తెలిపారు. రాష్ట్రంలో ఎరువుల లభ్యతపై సెక్రటేరియట్ నుండి రాష్ట్ర ముఖ్యమంత్రి జిల్లాల కలెక్టర్లు, ఎస్పీలతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి మాట్లాడుతూ రాష్ట్రంలో ఎరువులకు ఎటువంటి కొరతా రాకుండా చర్యలు తీసుకోవాలని, ఒక లక్ష్యం మేరకు అన్ని జిల్లాలలో ఎరువులను అందిస్తున్నామన్నారు. ప్రస్తుతం రాష్ట్రంలో 94 వేల 892 మెట్రిక్ టన్నుల యూరియా అందుబాటులో ఉందన్నారు. ఆధార్ ద్వారా ఏ రైతుకు ఏ మేరకు యూరియా అవసరమో ఆ మేరకు ఎరువులు అందిస్తున్నామన్నారు. చిత్తూరు కలెక్టరేట్ నుండి వీడియో కాన్ఫరెన్స్‌లో పాల్గొన్న కలెక్టర్ సుమిత్ కుమార్ జిల్లాలో ఎరువుల సరఫరా వివరాలను వివరించారు. జిల్లాలో ముందస్తుగా తీసుకున్న చర్యలు కారణంగా ఎరువుల లభ్యతకు ఎటువంటి కొరత లేకుండా అన్ని చర్యలు తీసుకుంటున్నామన్నారు. ఖరీఫ్ సీజనుకు గాను జిల్లాలో ఎరువులు విక్రయదారులు అందరితో సమావేశం నిర్వహించి, ఎరువులు అమ్మకాలపై తగు సూచనలు జారీ చేయడం జరిగిందని, నిరంతర పర్యవేక్షణలో జిల్లాలో మునుపెన్నడూ లేనివిధంగా రైతులందరికీ ఎరువులు సక్రమంగా అందించుట జరుగుచున్నదన్నారు. ఖరీఫ్ సీజనుకు మొత్తం ఎరువులు 28183 అవసరం కాగా వీటిలో 15000 మెట్రిక టన్నులు యూరియా అవసరమని, కాగా ఇప్పటివరకు 13396 మెట్రిక టన్నులు సరఫరా చేయడం జరిగిందన్నారు. ప్రస్తుతం 2600 టన్నులు యూరియా జిల్లాలో అందుబాటులో ఉందన్నారు. కార్యక్రమంలో వ్యవసాయ శాఖ జెడి మురళి కృష్ణ, అగ్రికల్చర్ సహాయ సంచాలకులు సుజాత తదితరులు పాల్గొన్నారు.

తప్పుడు ప్రచారాలు చేస్తే చర్యలు తప్పవు

ఎస్పీ మణికంఠ చందోలు

ప్రజాశక్తి- చిత్తూరు అర్బన్: హంద్రీ- నీవా కాలువలలో నీటి ప్రవాహం ఆగిపోయిందంటూ కొందరు కావాలనే తప్పుడు ప్రచారం చేస్తున్నారని, ఈ వార్తలు పూర్తిగా అవాస్తవమని జిల్లా ఎస్పీ మణికంఠ చందోలు బుధవారం ఓ ప్రకటనలో పేర్కొన్నారు. సోషల్ మీడియా, వాట్సాప్ గ్రూపుల ద్వారా హంద్రీ నీవా కాలువ ప్రవాహం ఆగిపోయిందని, కుప్పం ప్రాంతానికి నీరు రాకుండా అడ్డంకులు ఏర్పడ్డాయని కొంతమంది కావాలనే తప్పుడు ప్రచారాలు చేస్తున్నారని, ఈ వార్తలు పూర్తిగా అవాస్తవమని అన్నారు. ప్రభుత్వ అధికారిక వెబ్‌సైట్ ద్వారా ఇప్పటికే ధృవీకరించిందని ఎస్పీ స్పష్టం చేశారు. సత్యాన్ని వక్రీకరించడం ద్వారా సమాజంలో గందరగోళం సృష్టించే వారికి కఠిన శిక్షలు తప్పవని హెచ్చరించారు. కృష్ణా జలాలను కుప్పం ప్రాంతానికి తరలించే ఈ కాలువలో ఎటువంటి అంతరాయం జరగలేదని, అందువల్ల ప్రజలు అపోహలకు లోనవకుండా, ఎల్లప్పుడూ ప్రభుత్వ అధికారిక వనరుల ద్వారా మాత్రమే సమాచారం సేకరించాలని సూచించారు. ఈ ప్రాజెక్టు ద్వారా పలమనేరు, కుప్పం నియోజక వర్గాలలో మొత్తం 110 చెరువులను నింపడం లక్ష్యంగా ప్రభుత్వం కట్టుబడి ఉందన్నారు. ఈ ప్రాజెక్టు ద్వారా రైతులకు సాగునీరు అందించి, పశువుల సంరక్షణకు, తాగునీటి అవసరాలకు శాశ్వత పరిష్కారం లభిస్తుందని, కాలువలో నీరు ప్రవహిస్తుండడమే కాకుండా, ఇప్పటికే పలు చెరువులకు నీరు చేరడం ప్రారంభమైందని స్థానిక అధికారులు తెలిపారు. సోషల్ మీడియా ద్వారా తప్పుడు ప్రచారం చేసే వారిపై చట్టపరమైన చర్యలు తప్పవని అన్నారు. ప్రజలు నమ్మదగిన వనరుల ద్వారానే సమాచారం సేకరించాలని ప్రజలకు విజ్ఞప్తి చేశారు.

బేటీ బచావో బేటీ పడావో పై అవగాహన

ప్రజాశక్తి- చిత్తూరు అర్బన్: బేటి బచావో.. బేటి పడావో.. అనే నినాదాన్ని విపులంగా అవగాహన కల్పించాలని జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారిని డాక్టర్ సుధారాణి తెలిపారు. బుధవారం బేటి బచావో బేటి పడావో పై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా డిఎం అంటే హెచ్ ఓ మాట్లాడుతూ ఆడబిడ్డను పు ట్టనిద్దాం ఆడబిడ్డను ఎదగనిద్దాం ,ఆడబిడ్డను చదవనిద్దాం ,ఆడబిడ్డను గౌరవిద్దాం. ఆడబిడ్డను రక్షిద్దాం, అలాగే చైల్డ్ మ్యారేజెస్ ను నిలుపుదల చేద్దాం, టీనేజ్ మ్యారేజ్ ని ఆపుదాం, ప్రతి ఒక్కరికి మాత శిశు సంరక్షణ సేవలు అందేటట్లు చూద్దాం, పిసిపిఎన్‌డిటి చట్టం ఆవశ్యకతను అందరికీ తెలియజేద్దాం, ఆడబిడ్డ ప్రాముఖ్యతను వివరిద్దాం అనే విషయాలపై వసదీకరించారు. ఈ కార్యక్రమంలో డిఐఓ డాక్టర్ హనుమంతరావు, డాక్టర్ ప్రవీణ,చందురాణి, వెంకటేశ్వర్లు, జయరాముడు, వేణుగోపాల్ పాల్గొన్నారు.



అవగాహన కల్పిస్తున్న డిఎం అండ్ హెచ్ఓ

అంగన్వాడీల సమస్యలు పరిష్కరించాలి

సిఐటియు, ఎఐటియుసి, ఐఎఫ్టియు డిమాండ్

ప్రజాశక్తి- చిత్తూరు అర్బన్: జిల్లాలో ఉన్న అంగన్వాడీల సమస్యలను పరిష్కరించే విధంగా చర్యలు తీసుకోవాలని పదేపదే వినతి పత్రాలు అందజేయడం జరిగింది. ఈనేపథ్యంలో బుధవారం జిల్లా పీడీ, సిడిపిఓ సమక్షంలో యూనియన్లతో కలెక్టరేట్‌లోని కార్యాలయంలో జాయింట్ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో సిఐటియు, ఏఐటియుసి, ఐఎఫ్టియు అనుబంధ సంఘాల అంగన్వాడీలు పాల్గొన్నారు. సిఐటియు అనుబంధ సంఘం యూనియన్ గౌరవాధ్యక్షుడు వాడ గంగరాజు మాట్లాడుతూ కుప్పం, పుంగనూరు ప్రాజెక్టుల్లో అంగన్వాడీలను బెదిరిస్తున్న సూపర్వైజర్ చర్యలు తీసుకోవాలని తెలిపారు. కార్వేటినగరం ప్రాజెక్టులో 9 మందికి బకాయి ఉన్న ఏడు నెలల వేతనాలు వెంటనే ఇవ్వాలని, ఖాళీ సూపర్వైజర్ పోస్టు భర్తీ చేయాలని కోరారు. బంగారుపాలెం ప్రాజెక్టులో యాదమరి మండలంలో సబ్ సెంటర్ పెట్టి అంగన్వాడీలకు సౌకర్యం కల్పించాలని తెలిపారు. ఐరాల, పూతలపట్టు మండలాల్లో అంగన్వాడీ సెంటర్లకు రెండవ సిలిండర్ ఇవ్వాలన్నారు. బైరెడ్డిపల్లి పలమనేరు ప్రాజెక్టుల్లో వేధింపులు మానుకోవాలన్నారు. అంగన్వాడీలకు సంక్షేమ పథకాలు వర్తించే విధంగా అధికారులు సిఫార్సులు చేయాలని తెలిపారు. బలవంతపు అదనపు పనులు చేయించరాదని, మానసికంగా ఇబ్బంది పెట్టే విధంగా మాట్లాడవద్దని తెలిపారు.



అంగన్వాడీల సమావేశంలో మాట్లాడుతున్న సిఐటియు నాయకులు గంగరాజు

అంగన్వాడీ యూనియన్ నాయకులు షకీలా, ప్రేమ, జ్యోతి, లలిత మాట్లాడుతూ సెంటర్లకు అద్దెలు చెల్లించాలని, సెలవులు కావాలంటే ఆఫీసుకు రండి అని చెప్పడం సరైన కాదని, మెమో ఇస్తూ తీసేస్తామని బెదిరించడం మానుకోవాలని ప్రతినెలా అంగన్వాడీల కోసం సమావేశాలు రెగ్యులర్‌గా నిర్వహించాలని తెలిపారు. ప్రాజెక్ట్ స్థాయిలో సమావేశాలు నిర్వహించేటప్పుడు టీఏ, డీఏలు ఇవ్వాలని తెలిపారు. రాష్ట్రవ్యాప్త సమస్యలపై పోరాడేటప్పుడు రాజ్యాంగానికి విరుద్ధంగా అధికారులు బెదిరింపులకు పాల్పడవద్దని పిడి దృష్టికి తీసుకువచ్చారు.

నా పరిధిలో ఉన్న సమస్యలను పరిష్కరిస్తా: పీడీ హామీ

అంగన్వాడీలు తెలిపిన సమస్యలన్నింటినీ సావధానంగా విన్న తర్వాత పిడి మాట్లాడుతూ తన పరిధిలో ఉన్న న్యాయమైన సమస్యలన్నీ కూడా పరిష్కారం చేయడానికి కృషి చేస్తానని హామీ ఇచ్చారు. వర్కర్లని అవమానకరంగా మాట్లాడవద్దని సిడిపిఓలకి ఆదేశాలు ఇచ్చారు. కొన్ని సమస్యలను కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లి పరిష్కరిస్తానని తెలిపారు. ఈ సమావేశంలో ఐసిడిఎస్ అధికారి కరుణాకర్, ఏఐటియుసి జిల్లా ప్రధాన కార్యదర్శి కోదండన్, యూనియన్ నాయకులు పాల్గొన్నారు.

చిత్తూరు మార్కెట్ కమిటీ ప్రమాణ స్వీకారోత్సవం

రైతుల జీవితాల్లో వెలుగు నింపేది కూటమి ప్రభుత్వమే: ఎమ్మెల్యే గురజాల



ప్రమాణస్వీకారం చేస్తున్న మార్కెట్ కమిటీ ఛైర్మన్, వైస్ ఛైర్మన్

ప్రజాశక్తి- చిత్తూరు అర్బన్: అన్ని రంగాల్లో మహిళలు రాణించాలన్నదే కూటమి ప్రభుత్వ లక్ష్యమని, ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు మహిళలకు పెద్దపీట వేస్తున్నారని ఎమ్మెల్యే గురజాల జగన్ మోహన్ అన్నారు. చిత్తూరు వ్యవసాయ మార్కెట్ కమిటీ ఛైర్మన్, వైస్ ఛైర్మన్ పదవులు మహిళల కేటాయించడం, పార్టీలో మహిళలకే అధిక ప్రాధాన్యత ఇవ్వడంపై సిఎం, డిప్యూటీ సిఎం పవన్ కళ్యాణ్, మంత్రులు నారా లోకేష్, అచ్చెంనాయుడుకు ధన్యవాదాలు తెలిపారు. బుధవారం చిత్తూరు వ్యవసాయ మార్కెట్ కమిటీ ప్రమాణ స్వీకార మహోత్సవం అట్టహాసంగా జరిగింది. పీసీఆర్ కూడలిలోని నందమూరి తారక రామారావు విగ్రహానికి పూలమాల వేసి కట్టమంచిలోని మార్కెట్ యార్డ్ సభా వేదిక వద్దకు ర్యాలీ నిర్వహించారు. చిత్తూరు వ్యవసాయ మార్కెట్ కమిటీ ఛైర్మన్‌గా వైయ్యాసి ఝాన్సీ వెంకటేష్ యాదవ్, వైస్ ఛైర్మన్‌గా అనురాధ, మరో 18మంది కమిటీ సభ్యులు ప్రమాణ స్వీకారం చేశారు. ఎమ్మెల్యే గురజాల, పూతలపట్టు ఎమ్మెల్యే కె.మురళీమోహన్ మాట్లాడుతూ దళారులు, వ్యాపారస్తుల నుంచి రైతులను కాపాడి వారి పంటకు గిట్టుబాటు ధర కల్పించాలని లక్ష్యంతో ప్రభుత్వం మార్కెట్ కమిటీలను నియమించిందన్నారు. గత ప్రభుత్వంలో వ్యవస్థలన్నీ నాశనం కాగా.. ప్రస్తుత కూటమి ప్రభుత్వం వ్యవస్థలను బలోపేతం చేసేందుకు చర్యలు ప్రారంభించిందన్నారు. చిత్తూరు వ్యవసాయ మార్కెట్ కమిటీ రైతులకు మంచి సేవలు అందిస్తూ.. ఆదాయ మార్గాలను పెంచుకోవాలన్నారు. సమావేశంలో మేయర్ ఎస్.అముద, చుడా ఛైర్ పర్సన్ కఠారి హేమలత, డిప్యూటీ మేయర్ రాజేష్ కుమార్ రెడ్డి, తిరుపతి టిడిపి అధ్యక్షులు నరసింహ యాదవ్, మాజీ ఎమ్మెల్సీ దొరబాబు, మాజీ ఎమ్మెల్యే మనోహర్, సింగల్ విండో అధ్యక్షులు ప్రతాప్ నాయుడు, నీరజాక్షులు, టౌన్ బ్యాంక్ ఛైర్మన్ కె.రమేష్ నాయుడు, మొదలియార్ కార్పొరేషన్ ఛైర్మన్ త్యాగరాజులు పాల్గొన్నారు.

భక్తులకు ఉచితంగా మామిడిపండ్ల రసం పంపిణీ

ప్రజాశక్తి- ఐరాల: శ్రీకాణిపాకం వరసిద్ధి వినాయక స్వామివారి బ్రహ్మోత్సవాల్లో భాగంగా బుధవారం రథోత్సవం ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా చిత్తూరు జిల్లా పండ్ల పరిశ్రమ సమైక్య, ఆల్ ఇండియా ఫుడ్ ప్రాసెసర్ అసోసియేషన్ ఉమ్మడిగా మామిడి పండ్ల రసం గురించి ప్రచారం, ప్రజలకు ఆరోగ్యంపై అవగాహన కల్పించడం కోసం 6000 మంది భక్తులకు ఉచితంగా మామిడి పళ్ళ రసం పంపిణీ చేయడం జరిగింది. ప్రజల నుండి ముఖ్యంగా యువత నుంచి మంచి ఆదరణ పొందడం జరిగిందని, ఇది చాలా సంతోషతగ్గ విషయమని, ప్రజలు కూడా వారి ఆరోగ్యం పట్ల అవగాహన పెంచుకొని పళ్ళ రసాన్ని ఉపయోగించే విధంగా ప్రోత్సహించడం కోసం ఈ కార్యక్రమం నిర్వహించినట్లు దేవస్థానం ఈవో పెంచల కిషోర్ తెలిపారు. ఆలయ ఈవో తోపాటు జిల్లా డిప్యూటీ డైరెక్టర్ హార్టికల్చర్ మధుసూదన్ రెడ్డి, కాణిపాకం సర్పంచ్ శాంత కుమార్ రెడ్డి, ప్రముఖులు పుత్రమద్ది బుజ్జిరెడ్డి, కాణిపాకం చిన్నారెడ్డి మ్యాంగో జ్యూస్ పంపిణీ కార్యక్రమాన్ని ప్రారంభించారు. చిత్తూరు జిల్లా పండ్ల పరిశ్రమ సమాఖ్య, ఆల్ ఇండియా ఫుడ్ ప్రాసెస్ అసోసియేషన్ సౌత్ జోన్ ఛైర్మన్ కట్టమంచి బాబి, తలపులపల్లి బాబు రెడ్డి, అమర్నాథ్, శ్రీధర్, అమిత్ పాల్గొన్నారు. వారు మాట్లాడుతూ ఈ కార్యక్రమాన్ని ఇతర ఆధ్యాత్మిక ప్రదేశాలు, టూరిజం ప్రాంతాలలో ఇవ్వడానికి కూడా తాము ముందు ఉంటామని పేర్కొన్నారు.



ఘనంగా వరసిద్ధుని రథోత్సవం

ప్రజాశక్తి- ఐరాల

శ్రీ వరసిద్ధి వినాయక స్వామి రథోత్సవంలో భాగంగా 8వ రోజు బుధవారం కాణిపాకం పురవీధుల్లో రథంపై ఊరేగింపు నిర్వహించారు. భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని స్వామివారిని దర్శించుకున్నారు. దేవస్థానం భక్తుల రద్దీ దృష్ట్యా ఎటువంటి ఇబ్బందులు లేకుండా సౌకర్యాలు కల్పించారు. దేవస్థానం సిబ్బంది శ్రీస్వామి రథోత్సవం సందర్భంగా ఆలయంలో ప్రత్యేక అలంకరణలు కాణిపాక పురవీధుల్లో రథంపై ఊరేగిన ఆదిదేవుడు దేవదేవుడు వినాయకుడు మేళ తాళాలు నడుమ అశ్వాలు విచిత్ర వేషాలు దేవత వేషాలు వైభవంగా పురవీధులలో రథంపై ఊరేగింపు నిర్వహించడం జరిగింది. దేవస్థానం ఈవో పెంచల కిషోర్, ఈఈ వెంకట నారాయణ, ఏఈఓలు, సూపరింటెండెంట్లు, పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.



కుప్పంలో నాలుగు ఆర్ఎంపీ క్లినిక్‌లు సీజ్



ప్రజాశక్తి- కుప్పం: కుప్పంలో వైద్య ఆరోగ్యశాఖ అధికారులు ఆర్ఎంపి క్లినిక్లపై ఆకస్మిక తనిఖీలు నిర్వహించారు. కుప్పం ప్రాంతంలో విచ్చలవిడిగా ఆర్.ఎం.పి క్లినిక్స్ వెలిశాయన్న ఫిర్యాదుల నేపథ్యంలో అధికారులు ఆకస్మిక తనిఖీలు నిర్వహించారు. కుప్పం మండలం నూలుకుంటా, ఎన్.కొత్తపల్లి, మల్లనూరు పరిసర ప్రాంతాల్లో నిర్వహిస్తున్న 4 ఆర్ఎంపీ క్లినిక్లను అధికారులు సీజ్ చేశారు. నిబంధనలకు విరుద్ధంగా ఆర్ఎంపి క్లినిక్‌లలో వైద్యం చేస్తున్నారని క్లినిక్ల నిర్వాహకులపై అధికారులు మండిపడ్డారు. కాగా వారం రోజుల కితం సైతం ఎం కొత్తపల్లి వద్ద తమిళనాడు వాసి నిర్వహిస్తున్న ఆర్ఎంపి క్లినిక్‌ను అధికారులు సిజ్ చేసిన విషయం తెలిసిందే.

సహకార బ్యాంకు అభివృద్ధికి సహకరించండి..

డిసిసిబి ఛైర్మన్ అమాస రాజశేఖర్ రెడ్డి

ప్రజాశక్తి- చిత్తూరు అర్బన్: జిల్లా కేంద్ర సహకార బ్యాంకు అభివృద్ధికి నూతనంగా ఎంపికైన పిఎసిఎస్ అధ్యక్షులు పూర్తి సహకారాన్ని అందించాలని డిసిసిబి బ్యాంక్ ఛైర్మన్ అమాస రాజశేఖర్ రెడ్డి కోరారు. బుధవారం స్థానిక జిల్లా సహకార కేంద్ర బ్యాంకు కార్యాలయంలో నూతనంగా ఎంపికైన పిఎసిఎస్ అధ్యక్షుల అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా పాల్గొన్న ఛైర్మన్ మాట్లాడుతూ సహకార బ్యాంకుల ఉద్దేశాన్ని ముందుకు తీసుకెళ్తూ రైతులకు అవసరమైన రుణాలు మంజూరు చేయాలన్నారు. ప్రధానంగా బ్యాంకులో ఖాతాదారుల సంఖ్య పెంచడంతోపాటు బ్యాంకు అభివృద్ధి కోసం కృషి చేయాలని సూచించారు. ప్రభుత్వ ఆదేశాల మేరకు రైతులందరికీ సహకార కేంద్ర బ్యాంకు ద్వారా తక్కువ వడ్డీతో రుణాలు అందించే ఆదుకోండి ఉన్నట్లు తెలిపారు. జిల్లా సహకారశాఖ అధికారి లక్ష్మీ, బ్యాంకు ముఖ్య కార్యనిర్వహణ అధికారి శంకర్ బాబు, డిఎల్‌సిఓ వెంకటరమణ, ఆడిట్ ఆఫీసర్ నారాయణమ్మ పాల్గొన్నారు.

'మమోగ్రామ్' సేవలు ప్రారంభం

ప్రజాశక్తి- చిత్తూరు అర్బన్: చిత్తూరు ప్రభుత్వ బోధన ఆస్పత్రిలో మహిళల కోసం మమోగ్రామ్ సేవలను అందుబాటులోకి తెచ్చినట్లు ఎమ్మెల్యే గురజాల జగన్ మోహన్ చెప్పారు. బుధవారం చిత్తూరు ఆసుపత్రిలో మమోగ్రామ్ సేవల కేంద్రాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ మహిళలలో రొమ్ము కేన్సర్‌ను ప్రాథమికంగా గుర్తించడం, చికిత్స అందించే సేవలు చిత్తూరులో అందుబాటులోకి రావడం మంచి విషయం అన్నారు. ఈ విషయంపై ప్రజల్లో అవగాహన పెంచాలన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రజలకు మెరుగైన వైద్యసేవలు అందించేందుకు కృషి చేస్తుందన్నారు. కార్యక్రమంలో మేయర్ ఎస్.అముద, మెడికల్ సూపరింటెండెంట్ డాక్టర్ రంగనాథ్, వైస్ ఛాన్సలర్ డాక్టర్ వినోద్ బట్, సీఓఓ నరేష్ కుమార్ రెడ్డి, డీన్ డాక్టర్ ఆల్ఫ్రెడ్ అగెస్టిన్, జీఎం డాక్టర్ వినోద్, సీనియర్ మెడికల్ అడ్మినిస్ట్రేషన్ డాక్టర్ రామ్ గోపాల్ రెడ్డి, చుడా ఛైర్‌పర్సన్ కఠారి హేమలత, డిప్యూటీ మేయర్ రాజేష్ కుమార్ రెడ్డి, ఎంహెచ్ఓ డాక్టర్ లోకేష్ పాల్గొన్నారు.



మమోగ్రామ్ సేవలను ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే

మానవ హక్కుల సంఘం ముసుగులో బెదిరింపులు

కలెక్టర్‌కు టిడిపి నాయకుల ఫిర్యాదు

ప్రజాశక్తి- చిత్తూరుఅర్బన్: తాను జాతీయ మానవ హక్కుల సంఘం ఉపాధ్యక్షుడనని చెప్పుకుంటూ పాలసముద్రం మండలం వనదుర్గాపురం గ్రామానికి చెందిన గురుప్రసాద్ పలువురిని బెదిరించడంతో పాటు అవినీతి ఆరాచకాలకు పాల్పడుతున్నాడని గంగాధర నెల్లూరు నియోజకవర్గం తెలుగు యువత ఉపాధ్యక్షుడు రాంప్రసాద్, మండల ప్రధాన కార్యదర్శి శేఖర్‌రాజు, మాజీ మండల అధ్యక్షుడు శీను రాజు బుధవారం చిత్తూరు జిల్లా కలెక్టర్‌కు ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా వారు మీడియాతో మాట్లాడుతూ మానవ హక్కుల సంఘం నేతను అంటూ గురుప్రసాద్ పాలసముద్రం మండలంలో అనేక అక్రమాలకు పాల్పడ్డాడని, గతంలో వైసిపిలో ఉంటూ అప్పటిలో ప్రభుత్వ ఉద్యోగులను రాజకీయ నాయకులను ప్రజలను బెదిరింపులకు గురి చేశాడని తెలిపారు. ప్రస్తుతం కూటమి ప్రభుత్వంలో సైతం అదే ధోరణిని కొనసాగిస్తూ అందరిని ఇబ్బందులకు గురి చేస్తున్నాడని, ఎవరైనా ఎదిరించి ప్రశ్నిస్తే సోమవారం కలెక్టరేట్లో నిర్వహించే పిజిఆర్ఎస్ కార్యక్రమంలో వారిపైన తప్పుడు ఫిర్యాదులను ఇస్తూ భయభ్రాంతులకు గురి చేస్తున్నాడని తెలిపారు. గురుప్రసాద్ మామిడి రైతు కానప్పటికీ కూటమి ప్రభుత్వం మామిడి రైతులకు కల్పించిన కిలో నాలుగు రూపాయల సబ్సిడీని కాజేయడంలో భాగంగా ఇతర రాష్ట్రాల నుంచి 18 టన్నుల తోతాపూరి మామిడిని ఫ్యాక్టరీలకు తరలించి లబ్ధి పొందాలని యత్నిస్తున్నాడని ఆరోపించారు. అతనిపై విచారణ జరిపి అధికారులు తగు చర్యలు తీసుకోవాలని కోరారు.


మోటివేషనల్ స్పీకర్‌గా అభినందనలు అందుకుంటున్న కిషోర్ యాదవ్

మోటివేషనల్ స్పీకర్‌గా ప్రథమ స్థానంలో కిషోర్ యాదవ్

ప్రజాశక్తి-గంగాధర నెల్లూరు: హైదరాబాదులోగంప నాగేశ్వర రావు ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఇంపాక్ట్ ఇంటర్నేషనల్‌లో వంద మందికి అవకాశం కల్పిస్తే అందులో 60 మంది మాత్రమే ఎంపికయ్యారు. అందులో కిషోర్ యాదవ్ ప్రథమ స్థానం సాధించారు. లయన్స్ క్లబ్ ప్రెసిడెంట్ మనోహర్ చేతుల మీదగా మోటివేషనల్ స్పీకర్ అందుకున్నారు. కిషోర్ యాదవ్ మాట్లాడుతూ సర్టిఫైడ్ గొప్ప మోటివేషనల్ స్పీకర్ సర్టిఫికెట్‌ను అందుకున్నానని తెలిపారు. కిషోర్ యాదవ్‌కు టిడిపి జిల్లా యాదవ సాధికార సమితి అధ్యక్షులు శ్రీధర్ యాదవ్ శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో శ్యాం శ్రీనివాస్, స్వాతి, చక్రి, సాయిరాం, రాజ్ శ్రీనివాస్ పాల్గొన్నారు.

పలమనేరు రూరల్ సిఐగా పరశురాముడు


బాధ్యతలు స్వీకరిస్తున్న సిఐ పరశురాముడు

ప్రజాశక్తి -పలమనేరు రూరల్ (గంగవరం): పలమనేరు రూరల్ (బైరెడ్డిపల్లి , పంజాణి) సర్కిల్ ఇన్స్పెక్టర్‌గా బి పరశురాముడు ఉద్యోగ బాధ్యతలు స్వీకరించారు. గతంలో ఈయన బైరెడ్డిపల్లి పోలీస్ స్టేషన్‌లో విధులు నిర్వహిస్తూ సర్కిల్ సీఐగా ఉద్యోగోన్నతి పొంది బుధవారం బాధ్యతలు స్వీకరించారు.


ఎంపిటిసి అరుణ జ్ఞానేశ్వర్‌రెడ్డిని సన్మానిస్తున్న నాయకులు

ఎంపీటీసీ బాధ్యతల స్వీకరణ

సత్కరించిన టిడిపి నేతలు

ప్రజాశక్తి- రామకుప్పం: మండల పరిధిలోని మణీంద్రం ఎంపీటీసీ అరుణ జ్ఞానశేఖర్ రెడ్డి ఇటీవల ఏకగ్రీవంగా ఎన్నికైన విషయం విదితమే. అధికారులు ఎంపీటీసీతో బుధవారం ప్రమాణ స్వీకారం చేయించారు. ఈ సందర్భంగా మండలంలోని టిడిపి నేతలు, కార్యకర్తలు పూలమాలలు వేసి శాలువాతో సత్కరించి అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా ఏపీఎస్ఆర్టీసీ వైస్ ఛైర్మన్ పిఎస్ మునిరత్నం, ఎమ్మెల్సీ కంచర్ల శ్రీకాంత్, పిఎంకే ఛైర్మన్ డాక్టర్ సురేష్ బాబు, మండల అధ్యక్షుడు ఆనంద రెడ్డి, వెంకటరమణ, మంజునాథ్ రెడ్డి ఎంపిటిసి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర నేతలు మునస్వామి, నారాయణ చారి, వైస్ ఎంపీపీ వెంకట్రామ గౌడు, రెస్కో వైస్ ఛైర్మన్ విశ్వనాథ్, ఆంజనేయ రెడ్డి, రామ్మూర్తి, సీతాపతి, చిన్ని కృష్ణ, రవి రెడ్డి,లోకేష్, కృష్ణారెడ్డి,సుభాష్, నవీన్, మంజునాథ్, మాజీ ఎంపిటిసి అలివేలమ్మ పాల్గొన్నారు.


రెస్కో పాలకవర్గ ప్రమాణ స్వీకారానికి రండి..

టిడిపి మండల కన్వీనర్ ఆనందరెడ్డి



ప్రజాశక్తి- రామకుప్పం: టిడిపి అధినేత, రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు ఆదేశానుసారం కుప్పంలో గురువారం నిర్వహించనున్న రెస్కో పాలక వర్గ ప్రమాణ స్వీకారానికి మండలంలోని టిడిపి, బిజెపి, జనసేన కూటమి కార్యకర్తలు, నేతలు తరలిరావాలని టిడిపి మండల కన్వీనర్ ఆనందరెడ్డి కోరారు. చెరువు కట్ట వద్దనుండి ఆర్టీసీ బస్ స్టాండ్ సమీపంలోని విగ్రహం వరకు ర్యాలీ ఉంటుందని, ఎన్‌టీఆర్ విగ్రహానికి నివాళి అనంతరం, రెస్కో పాలక వర్గం ప్రమాణ స్వీకారం చేయనుందని తెలిపారు. ఈ కార్యాక్రమానికి మండల పార్టీ సీనియర్ నాయకులు, యువత, మహిళలు, అందరూ అధిక సంఖ్యలో హాజరై విజయవంతం చేయాలని ఆయన కోరారు.

స్మార్ట్ రేషన్ కార్డులు పంపిణీ



ప్రజాశక్తి - రొంపిచర్ల : పులిచెర్ల మండలం ఎల్లంకివారి పల్లి పంచాయతీలో బుధవారం స్మార్ట్ రేషన్ కార్డుల పంపిణీ చేశారు. ప్రభుత్వ పథకాలు అర్హులైన ప్రతి కుటుంబానికి సమర్థవంతంగా రేషన్ సరుకులు చేరేలా అధికారులు కృషి చేస్తున్నారని ఈ సందర్భంగా పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ మునికృష్ణమనాయుడు, టిడిపి నాయకులు గోపి నాయుడు, శంకర్, దేవా, బాలాజి పాల్గొని ప్రజలకు స్మార్ట్ రేషన్ కార్డులు పంపిణీ చేశారు. గ్రామ గ్రామ ప్రజలు, కార్డుదారులు పాల్గొన్నారు.


వెంకటమునికి నివాళులర్పిస్తున్న టిడిపి నాయకులు

మాజీ సర్పంచ్‌కు పితృవియోగం

ప్రజాశక్తి -వెదురుకుప్పం: గంగాధర నెల్లూరు నియోజక వర్గంలో వెదురుకుప్పం మండలం తిరుమలయ్య పల్లి పంచాయతీ రెడ్డెపల్లి కాలనీ మాజీ సర్పంచ్ మొగిలయ్య తండ్రి వెంకటముని (75) మృతి చెందాడు. బుధవారం ఆయన భౌతిక కాయానికి నియోజకవర్గ తెలుగు యువత అధ్యక్షుడు గురుసాల కిషన్ చంద్ నివాళులు అర్పించి , కుటుంబ సభ్యులను ఓదార్చారు. 5,116 రూపాయలు ఆర్థిక సాయం అందించారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ వాణిజ్య విభాగ అధ్యక్షులు బర్డే చాణుక్య ప్రతాప్ , నియోజకవర్గ బిసి సెల్ అధ్యక్షులు శివరాం యాదవ్ , మల్లికార్జున యాదవ్, గ్రామ కమిటీ అధ్యక్షులు లోకనాథ్ రెడ్డి, సీనియర్ నాయకులు మురుగయ్య , బోయ జయచంద్ర, యువనాయకులు తాతిరెడ్డి గుణశేఖర్ రెడ్డి, సుధాకర్ పాల్గొన్నారు.

డాక్టరుకు ఘన సత్కారం


డాక్టరు ప్రశాంత్‌ను సత్కరిస్తున్న దృశ్యం

ప్రజాశక్తి-కుప్పం: కుప్పం ఏరియా హాస్పిటల్ డైరెక్టర్‌గా ఎన్నికైన డాక్టర్ ప్రశాంత్‌ను ఏరియా హాస్పిటల్‌లో ఘనంగా సోడిగాని పల్లి పంచాయతీ చెందిన టిడిపి నాయకులు బుధవారం సన్మానించారు. డాక్టర్ ప్రశాంత్ మాట్లాడుతూ తనపై నమ్మకంతో ఇచ్చిన ఈ బాధ్యతను సక్రమంగా నిర్వహిస్తానని ఆయన ఈ సందర్భంగా పేర్కొన్నారు.

స్వమిత్వ సర్వే

ప్రజాశక్తి-సోమల: మండల కేంద్రమైన సోమల పంచాయతీ చిన్న సోమల గ్రామంలో పంచాయతీ కార్యదర్శి ఆనంద్ ఆధ్వర్యంలో స్వమిత్వ సర్వే సచివాలయ సిబ్బందితో కలిసి నిర్వహించారు. ఇండ్లు ఖాళీ స్థలాలు, ప్రభుత్వ స్థలాలు తదితర వాటిని కొలతలు వేసి నమోదు చేసుకున్నారు. వివరాలను ఆన్లైన్ చేస్తామని రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు స్వమిత్వ కార్యక్రమాన్ని సర్వే చేస్తున్నామని తెలిపారు.

ఆర్‌డబ్ల్యుఎస్ ఎస్‌ఈగా ప్రసన్నకుమార్



ప్రజాశక్తి -చిత్తూరు అర్బన్ : జిల్లా గ్రామీణ నీటి సరఫరా (ఆర్ డబ్ల్యుఎస్) విభాగం సూపరింటెండెంట్ ఇంజనీర్ (ఎస్‌ఈ)గా పివి ప్రసన్నకుమార్ నియమితు లయ్యారు. ఈ మేరకు ఆయన బుధవారం ఉదయం స్థానిక మిట్టూరులోని ఆర్ డబ్ల్యుఎస్ కార్యాలయంలో బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా ఎస్‌ఈ విలేకరులతో మాట్లాడుతూ కడప జిల్లాకు చెందిన తాను 1992లో చిత్తూరు జిల్లాలోని పెద్ద తిప్పసముద్రంలో ఆర్ డబ్ల్యుఎస్ ఏఈగా మొదట బాధ్యతలు స్వీకరించానని తెలిపారు. ఈ క్రమంలోనే 2005 వ సంవత్సరంలో డిఈగా ఉద్యోగోన్నతిపై కర్నూలుకు బదిలీ అయ్యానని పేర్కొన్నారు. అనంతరం 2006 నుంచి 2022 వరకు క్వాలిటీ కంట్రోల్ విభాగం డీఈగా పనిచేశానని తెలిపారు. 2022లో ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ (ఈఈ) ఉద్యోగోన్నతి పొంది అన్నమయ్య జిల్లాలోని రాజంపేటకు బదిలీ అయ్యానన్నారు. అన్నమయ్య జిల్లా ఇన్‌ఛార్జి ఎస్‌ఈగా పనిచేస్తున్న తనకు ప్రభుత్వం తాజాగా రెగ్యులర్ ఎస్‌ఈగా ఉద్యోగోన్నతి కల్పించి చిత్తూరుకు బదిలీ చేశారని పేర్కొన్నారు. చిత్తూరు జిల్లాలో దాదాపు 18 సంవత్సరాల పాటు పని చేసిన అనుభవం తాను రానున్న రోజుల్లో జిల్లాలోని గ్రామీణ ప్రాంతాల్లో తాగునీటి ఎద్దడి ఏర్పడకుండా ప్రత్యేక చర్యలు తీసుకుంటానని ఎస్‌ఈ తెలిపారు. నూతన ఎస్‌ఈను జిల్లా గ్రామీణ తాగునీటి సరఫరా విభాగం అధికారులు, సిబ్బంది తదితరులు అభినందిస్తూ స్వాగతం పలికారు.

ఆలయానికి బంగారు తాళిబొట్లు వితరణ


బంగారు తాళిబొట్లు వితరణ చేస్తున్న దృశ్యం

ప్రజాశక్తి- పలమనేరు: పలమనేరు మున్సిపాల్టీ పరిధిలోని బోడిరెడ్డిపల్లి గ్రామం వద్ద నూతనంగా నిర్మించిన శ్రీ గాయత్రీ దేవి దేవాలయానికి 3.4 లక్షలు రూపాయలు విలువచేసే 29 గ్రాముల బంగారు తాళిబొట్టును కొలమాసనపల్లికి చెందిన వర రత్నారెడ్డి బుధవారం బహూకరించారు. దాత రత్నారెడ్డి ని ఆలయ కమిటీ సభ్యులు ఘనంగా సత్కరించారు. అక్టోబర్ 2న విజయదశమికి గాయత్రీ దేవి ఆలయంలో కుంభాభిషేకం వైభవంగా నిర్వహించనున్నట్లు ఆలయ నిర్వాహకులు తెలిపారు.

భారీ స్థాయిలో గంజాయి పట్టివేత

ప్రజాశక్తి- పలమనేరు: బుధవారం సాయంత్రం నాలుగు గంటల ప్రాంతంలో చిత్తూరు పలమనేరు సర్వీస్ రోడ్డుకు పక్కన వున్న ఆంజనేయస్వామి గుడి వద్ద నలుగురు నిందితుల వద్ద వున్న నాలుగు కేజీల గంజా యిని, నాలుగు సెల్ ఫోన్లను స్వాధీనం చేసు కున్నారు. ఎన్‌డిపిఎస్ యాక్ట్ ప్రకారం కేసు నమోదు చేసి రిమాండ్‌కు పంపా మని పోలీసులు తెలిపా రు. నిందితులు పుంగనూరుకు చెందిన షేక్ సుల్తాన్ బాష, ఎస్ కాజా, రామసముద్రం చెందిన బర్స సయ్యద్ జుల్ హామీన్, సయ్యద్ ఇస్మాయిల్ గా గుర్తించామని తెలిపారు. నిందితులు నెల్లూరు నుంచి పుంగనూరుకు గంజాయి తరలించి చిన్న చిన్న ప్యాకెట్లుగా చేసి విక్రయిస్తు న్నారన్నారు. వారిపై నిఘా ఉంచి అరెస్ట్ చేశామన్నారు. పట్టుబడ్డ గంజాయి విలువ సుమారు రూ.80 వేలు ఉంటుందని పేర్కొన్నారు.


పట్టుబడ్డ నిందితులను, గంజాయిని చూపుతున్న పోలీసులు

వదంతులు నమ్మొద్దు: ఎస్ఈ

ప్రజాశక్తి -వి కోట : ముఖ్యమంత్రి చంద్రబాబు ఇటీవల కుప్పం నియోజక వర్గంలో హంద్రీ-నీవా సుజల స్రవంతి పథకం కింద చెరువులకు నీటిని విడుదల చేశారని హంద్రీ-నీవా కాలువ నీటి ప్రవాహంపై కొందరు చేస్తున్న వదంతులు నమ్మొద్దని ఎస్ఈ వితల్రావ్ పేర్కొన్నారు. మండల పరిధిలోని పెద్ద బర్నేపల్లి పంప్ హౌస్ వద్ద బుధవారం వారు విలేకరులతో మాట్లాడుతూ సాంకేతిక కారణాలతో పెద్దబార్నేపల్లి సమీపంలోని పంప్ హౌస్ వద్ద ఏర్పడిన అంతరాయాన్ని సాంకేతిక నిపుణులతో కొన్ని గంటల్లోనే సరి చేశామన్నారు. ప్రస్తుతం యధావిధిగా కుప్పం పరమ సముద్రం చెరువుకు నీరు ప్రవహిస్తోందన్నారు. హంద్రీ-నీవా కాలువలలో నీటి ప్రవాహం ఆగలేదని, ప్రవహిస్తున్న నీటిని సాంకేతిక లోపం సరిచేసే వరకు దిగువనున్న చెరువులకు నీటిని మళ్లించామన్నారు. మారుమూల ప్రాంతం కుప్పం నియోజకవర్గానికి కృష్ణా జలాలు తరలించాలన్న లక్ష్యంతో ముఖ్యమంత్రి చేపట్టిన ప్రయత్నం ఫలించి కరువు ప్రాంతానికి నీరు రావడం పట్ల ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారని ఆయన తెలిపారు. చిన్న చిన్న సాంకేతిక సమస్యలు తలెత్తినప్పుడు సోషల్ మీడియాలో వ్యాపించే వదంతులపై ప్రజలు అప్రమత్తతతో వుంటూ నమ్మొద్దని, సంయమనం పాటించాలని వారు కోరారు. నిర్దేశించిన మేరకు హంద్రీనీవా కాలవ పరిధిలోని 110 చెరువులను నింపుతామని తెలిపారు.

మహిళలను మహారాణులను చేయడమే లక్ష్యం



ప్రజాశక్తి-చౌడేపల్లి: మహిళలను మహారాణులుగా చేయడమే ముఖ్యమంత్రి చంద్రబాబు లక్ష్యమని పుంగనూరు నియోజక వర్గ టిడిపి ఇన్‌ఛార్జి చల్లా రామచంద్రారెడ్డి అన్నారు. బుధవారం మండలంలోని దిగువపల్లి పంచాయతీ బోయకొండ గంగాపురంలో నియోజకవర్గ స్థాయిలో స్త్రీ శక్తి విజయోత్సవ సభ ర్యాలీని నిర్వహించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సభలో ఆయన ప్రసంగిస్తూ గత ఐదేళ్ల వైసిపి పాలనలో రాష్ట్రంలో అరాచకం జరిగిందన్నారు. ఎన్నికల్లో ఇచ్చిన మాట ప్రకారం సూపర్ సిక్స్ సూపర్ హిట్ అయిందని దీనిపై వైసీపీ నాయకులు సోషల్ మీడియాలో అబద్దపు ప్రచారాలు చేస్తున్నారన్నారు. ఎవరికైనా తెలుసుకోవాలని ఉంటే బోయకొండలోనే చర్చిద్దాం.. రండి..' అంటూ సవాల్ విసిరారు. అనంతరం పుంగనూరు నియోజకవర్గంలోని 280 స్వయం సహాయక సంఘా లకు రూ 42.50 కోట్లు బ్యాంకు రుణాలను మెగా చెక్కు రూపంలో మహిళలకు అందించారు తొలుత ప్రాథమిక పాఠశాల నుంచి సభా స్థలికి గొప్ప ర్యాలీగా వచ్చారు. సభ అయిన తర్వాత చల్లా రామచంద్రారెడ్డి మహిళలతో కలిసి బోయకొండ అమ్మవారిని దర్శించుకున్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి మండల అధ్యక్షుడు గువ్వల రమేష్ రెడ్డి నాయకులు మాదిరాజు లక్ష్మణ్ రాజు , మాదిరాజు ప్రదీప్ రాజు, మాదిరాజు రామకృష్ణంరాజు, శ్రీధర్ రాజు, గిరి బోయకొండ సుబ్బు రెడ్డి, సోము, తహశీల్దార్ పార్వతి, ఎంపీడీవో లీల మాధవి, వెలుగు ఏపిఎం సుబ్రహ్మణ్యం, నియోజకవర్గంలోని ఆరు మండలాల నుంచి స్వయం సహాయక సంఘాల మహిళలు పాల్గొన్నారు,

కక్ష సాధింపు చేయదు

కూటమి నాయకులు



ప్రజాశక్తి-గంగాధర నెల్లూరు: కూటమి ప్రభుత్వం కక్ష సాధింపు చేయదని టిడిపి నాయకులు అన్నారు. కూటమి ప్రభుత్వం ఏర్పడినప్పటి నుండి అభివృద్ధి సంక్షేమం కోసం పాటుపడుతున్న ప్రభుత్వం పై ఆధారలు లేని విమర్శలు చేస్తే సహించేది లేదని పెనుమూరు వ్యవసాయ మార్కెట్ కమిటీ ఛైర్మన్ కృష్ణంమ నాయుడు, జిల్లా యాదవ సాధికార సమితి అధ్యక్షుడు శ్రీధర్ యాదవ్, మండల టిడిపి అధ్యక్షుడు స్వామి దాస్, మండల బీసీ సెల్ అధ్యక్షుడు జ్యోతి యాదవ్ వైసిపి ని హెచ్చరించారు. అనర్హులైన వికలాంగుల పెన్షన్ లు నిలిపివేతలో ఎలాంటి రాజకీయం లేదని అర్హులైన వారందరికీ పెన్షన్ పంపిణీ జరుగుతుంది అని దీనిపై ఎలాంటి విమర్శలు తగ్గదని చెప్పారు. ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే డాక్టర్ థామస్ నియోజకవర్గ అభివృద్ధిపైనే దృష్టి పెట్టారు తప్ప కక్షపూరిత రాజకీయాలు ఆయన చేయలేదు. ఈ కార్యక్రమంలో వెంకటేష్ నాయుడు, కోదండ రెడ్డి, బాబు నాయుడు, శివప్రసాద్, నీరజాక్షల రెడ్డి, ప్రకాష్, మునస్వామి, రాజా, జాన్, పలువురు టిడిపి నాయకులు పాల్గొన్నారు.

అభివృద్ధి పనులు వేగవంతం చేయాలి

ఏపీఎస్ ఆర్‌టిసి వైస్ ఛైర్మన్ పిఎస్ మునిరత్నం





ప్రజాశక్తి- రామకుప్పం: మండలంలోని ప్రజా ప్రతినిధులు ,అధికారులు సమన్వయంతో కూటమి ప్రభుత్వం ప్రవేశపెట్టిన అభివృద్ధి పనులను వేగవంతం చేసి ప్రజలకు సంక్షేమ ఫలాలు అందించాలని ఏపీఎస్ ఆర్‌టిసి వైస్ ఛైర్మన్ పిఎస్ మునిరత్నం కోరారు. మండల పరిషత్ కార్యాలయంలో బుధవారం మండల సర్వసభ్య సమావేశం ఎంపీపీ సులోచన గుర్రప్ప అధ్యక్షతన నిర్వహించారు. గ్రామాల్లో నెలకొన్న సమస్యలు వెంటనే పరిష్కరించేందుకు అధికారులు చొరవ తీసుకోవాలన్నారు. ప్రభుత్వం యూరియాను రూ: 270 నిర్ణయించిన ధరలకు డీలర్లు రైతులకు విక్రయించాలని తెలిపారు. ఎక్కువ ధరలకు విక్రయిస్తే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని వ్యవసాయ శాఖ హెచ్చరించింది. ప్రభుత్వం నిర్ణయిం చిన ధరలకే రైతులు ప్రభుత్వ పథకాలు లబ్ధికోసం తప్పనిసరిగా ఈకేవైసీ చేసుకోవాలన్నారు. గత నెల రోజులుగా కిలాకిపోడులో తాగునీటి సమస్య ఉందని పరిష్కరించాలని కోరారు. విద్యుత్ ఉత్పత్తికి మండలంలో మూడు చోట్ల సోలార్ ప్లాంట్లు ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో రెస్కో ఛైర్మన్ ప్రతాప్, ఏఎంసీ ఛైర్మన్ రాజు, ఎంపీడీవో లక్ష్మీకాంత్, డిటి బాలాజీ, వైఎస్ ఎంపిపి వెంకట్రామయ్య గౌడు, రెస్కో వైస్ ఛైర్మన్ విశ్వనాథ్, కడ సభ్యుడు రఘు, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

ఆరోపణలు అర్థరహితం: వైసిపి

ప్రజాశక్తి -వెదురుకుప్పం: మాజీ మంత్రి నారాయణస్వామి పై ఎమ్మెల్యే థామస్ చేసిన వ్యాఖ్యలు అర్థరహితమని జిడి నెల్లూరు మండల వైసిపి నాయకులు పేర్కొన్నారు. బుధవారం వారు విలేకరులతో మాట్లాడుతూ నారాయణస్వామి తన 30 ఏళ్ల జీవితంలో అవినీతికి పాల్పడలేదని, దీనిపై రెండు రోజుల క్రితం గంగాధర నెల్లూరు ఎమ్మెల్యే థామస్ ఆయనపై అనుచిత వ్యాఖ్యలు చేయడం తగదని పేర్కొన్నారు. సర్పంచ్ నుండి, సమితి ప్రెసిడెంట్ గా ఎమ్మెల్యేగా, ఉప ముఖ్యమంత్రిగా సేవలందించిన నారాయణస్వామి నియోజకవర్గ ప్రజలకు ఎంతో మేలు చేశారని, బడుగు బలహీన వర్గాల అభ్యున్నతికి ఎంతో కృషి చేశారని అన్నారు. ఆయనపై సిట్ అధికారులు విచారణ జరిపితే దోషులు అయిపోతారా?' అని వైసిపి మండల అధ్యక్షులు కె ఆర్ వెంకటరెడ్డి ప్రశ్నించారు. వైసిపి జిల్లా అధికార ప్రతినిధి వీరక నెల్లూరు కోదండన్ మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం ఏర్పడ్డ సంవత్సరం కాలానికి ప్రజలలో తిరుగుబాటు మొదలయ్యింది. ప్రజలలో వైసీపీకి వస్తున్న ఆదరణను చూసి ఓర్వలేకే బురదజల్లే ప్రయత్నాలు చేస్తున్నారన్నారు. వైసిపి లీగల్ సెల్ అధ్యక్షులు టీఎస్ హరిబాబు మాట్లాడుతూ నారాయణస్వామిపై మరోసారి చౌకబారు వ్యాఖ్యలు, దూషణలు చేస్తే తీవ్ర పరిణామాలు ఉంటాయని హెచ్చరించారు. నియోజకవర్గ యువజన విభాగం అధ్యక్షుడు కామసాని కిషోర్ రెడ్డి మాట్లాడుతూ అభివృద్ధి చేయడం మాని అసభ్య పదజాలంతో దూషించడం అన్యాయమన్నారు. ఈ పద్ధతి మానుకోవాలని లేదంటే ఊరుకునే ప్రసక్తే లేదని హెచ్చరించారు.

ఎస్‌టియు మండల కార్యవర్గం ఎన్నిక

ప్రజాశక్తి- యాదమరి: ఎస్‌టియు యాదమరి మండల కార్యవర్గ సమావేశం జిల్లా పరిషత్ హైస్కూలులో బుధవారం నిర్వహించారు. ఈ సమావేశంలో ఎస్‌టియుకు విశేష సేవలందించి ఇటీవల పదవీ విరమణ చేసిన ఆ సంఘ నాయకులు గుణశేఖరన్, కోలా వాసును యాదమరి మండల శాఖ ఘనంగా సత్కరించింది. యాదమరి మండ ల ఎస్‌టియు అధ్యక్షుడుగా కె సుబ్రహ్మణ్యం పిళ్లై, ఆదర్శ ప్రాథమిక పాఠశాల, దలవాయిపల్లి, యాదమరి మైనారిటీ కన్వీనర్‌గా సుల్తాన్, జెడ్పీహెచ్ఎస్ కె గొల్లపల్లి ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. యాదమరి మండల నూతన కార్యవర్గం ఎన్నికల పరిశీలకు లుగా ఎస్ టి యు చిత్తూరు జిల్లా శాఖ అధ్యక్షులు ఎన్ఆర్ మదన్ మోహన్ రెడ్డి పర్యవేక్షణలో ఎన్నుకున్నారు. సంఘ పటిష్టతకు, ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామని నూతన సభ్యులు తెలిపారు. ఈ కార్యక్రమంలో యాదమరి మండల గౌరవ అధ్యక్షులు బాషా, ప్రధాన కార్యదర్శి రమేష్, మహిళా కార్యదర్శి ప్రమీల కుమారి, జిల్లా కౌన్సి లర్లు గణపతి, రంగనాథం, ఓబుల్ రెడ్డిలు పాల్గొన్నారు.

క్రైం న్యూస్

కల్వర్టును ఢీకొని ఆగిపోయిన కారు

తప్పిన పెను ప్రమాదం

ప్రజాశక్తి -సోమల: కల్వర్టును ఓ కారు ఢీకొని ఆగిపోవడంతో పెను ప్రమాదం తప్పింది. ఈ సంఘటన మండలంలో బుధవారం చోటుచేసుకుంది. సోమల మండలం ఎస్ నడింపల్లి పంచాయతీ ఎస్ నడింపల్లి వద్ద సదుం నుండి సోమల వైపు వస్తున్న కారు అతి వేగంగా వచ్చి రోడ్డు పక్కన ఉన్న కల్వర్టును ఢీకొని ముళ్లకంపలు అడ్డు రావడంతో ఆగిపోయింది. సాయంత్రం ఐదు గంటల ప్రాంతంలో చోటు చేసుకున్న ఈ కారు డ్రైవర్ ఎలాంటి ప్రమాదానికి గురి కాలేదు. దీంతో అందరూ ఊపిరి పీల్చుకున్నారు.

విద్యుత్ స్తంభాన్ని ఢీకొన్న ఆటో

డ్రైవర్‌కు తీవ్ర గాయాలు

ప్రజాశక్తి - సోమల: విద్యుత్ స్తంభాన్ని ఆటో ఢీకొన్న ప్రమాదంలో ఆటో డ్రైవర్ తీవ్రంగా గాయపడిన సంఘటన మండలంలో బుధవారం చోటు చేసుకుంది. సోమల మండలం మేజర్ పంచాయతీ కేంద్రమైన కందూరు గ్రామానికి సమీపంలోని సామాది గుట్ట హరిజనవాడ వద్ద బుధవారం తెల్లవారుజామున ఒంటిగంట ప్రాంతంలో ఆటో విద్యుత్ స్తంభాన్ని ఢీకొంది. ఆటో నడుపుతున్న డ్రైవర్‌కు తీవ్ర గాయాలైనట్లు సమాచారం. పేగల వారి పల్లెకు చెందిన ఓ యువకుడు మద్యం తాగి ఆటో నడుపుతూ మద్యం మత్తులో విద్యుత్ స్తంభాన్ని ఢీకొన్నాడని తలకు తీవ్ర గాయం కావడంతో సమీపంలోని ప్రజలు పీలేరు ఆసుపత్రికి తరలించగా పరిస్థితి విషమంగా ఉందని తెలిపారు.

ద్విచక్ర వాహనాన్ని ఢీకొన్న కారు

ఇద్దరికీ తీవ్ర గాయాలు

ప్రజాశక్తి -రొంపిచర్ల: ద్విచక్ర వాహనాన్ని కారు ఢీకొని భార్యాభర్తలకు తీవ్ర గాయాలైన సంఘటన బెంగళూరు తిరుపతి జాతీయ రహదారిలోని రొంపిచర్ల మండలం బండ కింద పల్లె గ్రామ పంచాయతీ కమ్మోళ్లపల్లె వద్ద బుధవారం రాత్రి చోటుచేసుకుంది. అన్నమయ్య జిల్లా కలకడకు చెందిన రంగీన్ (67), అతని భార్య నీతిమ (60) రొంపిచర్ల మండలం బండ కింద పల్లి లోని బంధువుల ఇంటికి వచ్చారు. తిరిగి రాత్రి 7.45 గంటల ప్రాంతంలో స్వగ్రామమైన కలకడకు ద్విచక్ర వాహనంలో బయలుదేరి వెళుతుండగా పీలేరు నుంచి కారు అతివేగంగా వచ్చి ద్విచక్ర వాహనాన్ని ఢీకొంది. ఈ ప్రమాదంలో రంగీన్ కుడికాలు, అతని భార్య నీతి మాకు కుడి కాలు రెండు రెండుగా విరిగాయి. స్థానికులు 108 అంబులెన్స్‌కు సమాచారం ఇవ్వడంతో వారు చికిత్స కోసం పీలేరు ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. అక్కడ వైద్యులు ప్రథమ చికిత్స చేసి మెరుగైన చికిత్స కోసం తిరుపతికి రిఫర్ చేశారు.

మహిళను చంపి ఆత్మహత్యగా చిత్రీకరణ

ఆలస్యంగా వెలుగులోకి

ప్రజాశక్తి - ఎస్ఆర్‌పురం : ఓ మహిళను చంపి ఆత్మహత్యగా చిత్రీకరించిన సంఘటన ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. నగరి డిఎస్పి మహమ్మద్ అజీజ్ బుధవారం విలేకరులతో మాట్లాడుతూ.. చిత్తూరు జిల్లా గంగాధర నెల్లూరు నియోజకవర్గం ఎస్ఆర్ పురం మండలంలోని ఎస్ఆర్ పురం గ్రామపంచాయతీ పాతపాలెం గ్రామంలోని రాధా కూతురు పూజ (27) ఆగస్టు 17వ తేదీ అదే గ్రామానికి చెందిన లేట్ రవి కుమారుడు సి భాస్కర్ (30) తనతో మాట్లాడాలని చెట్ల పొదల్లోకి రావాలని కోరగా పూజ వెళ్లింది. భాస్కర్ పూజని కొట్టి గొంతు పిసికి చంపి మరణించిన తర్వాత ఆమె వద్ద ఉన్న చున్నీతో మెడకు వేసి అక్కడే ఉన్న కానగ చెట్టుకు ఉరి తీసి ఆమె ఆత్మహత్య చేసుకున్నట్లు చిత్రీకరించి పారిపోయాడు. పూజ చనిపోయిన విషయం తెలుసుకున్న బంధువులు అక్కడికి వెళ్లి ఉరేసుకుని చనిపోయిందని భావించి పోలీసులకు తెలపకుండా పూజ అత్తగారు ఊరైన యాదమూరి మండలం వరదరాజులపల్లి గ్రామంలోకి తీసుకొని వెళ్లి మృతదేహాన్ని ఖననం చేశారు. ఆ తర్వాత కొన్ని రోజులకి పాతపాలెం గ్రామంలో భాస్కర్ పూజ ని హత్య చేసినట్లు వార్తలు రావడంతో పూజ తల్లి గ్రామ పెద్ద లు వద్దకు వెళ్లి న్యాయం చేయాలని కోరగా గ్రామ పెద్దలు గ్రామస్తుల సమక్షంలో భాస్కర్‌ని నిలదీశారు. భాస్కర్ తనే పూజని చంపినట్లు నేరాన్ని అంగీకరించి అక్కడి నుంచి పారిపోయాడు. పూజ తల్లి రాధా ఎస్ఆర్ పురం పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. పోలీసులు నిందితుడుని అరెస్టుచేసి రిమాండ్‌కు పంపామని డిఎస్పి తెలిపారు.

చిన్నారి నిషావాణి మృతి

టూటౌన్ పోలీసుస్టేషన్‌లో కేసు నమోదు

ప్రజాశక్తి- చిత్తూరు అర్బన్:

చిత్తూరు నగరంలోని రాములవారి గుడివీధిలో ఉన్న ఖాజీ మున్సిపల్ ప్రాథమిక పాఠశాలలో మూడవ తరగతి చదువుతున్న నిషావాణి (8) చిత్తూరు ప్రభుత్వ ఆసుపత్రిలో చికిత్స పొందుతూ బుధవారం మృతి చెందింది. చిన్నారి తల్లి ఇందు టూ టౌన్ పోలీస్ స్టేషన్‌లో తన కుమార్తె మృతికి ఖాజీ పాఠశాలలోని ఓ ఉపాధ్యాయుడు కొట్టడం వల్లన తలపై గాయమై మృతి చెందిందంటూ ఫిర్యాదు చేసింది. మృతి చెందిన విద్యార్థి తల్లి ఇందు సమాచారం మేరకు.. ఈనెల 21వ తేదీ పాఠశాలకు వెళ్లిన విద్యార్థి నిషావాణి తలనొప్పిగా ఉందంటూ పాఠశాల నుండి మధ్యలోనే ఇంటికి వచ్చేసినట్లు తెలిపారు. మెడికల్ షాప్‌లో మందులు వాడినప్పటికీ నయం కాకపోవడంతో ఈనెల 1వ తేదీ చిన్నారిని చిత్తూరు ప్రభుత్వ ఆసుపత్రిలో చేర్పించినట్లు తెలిపారు. చిత్తూరు ప్రభుత్వ ఆసుపత్రిలో చికిత్స పొందుతూ బుధవారం విద్యార్థిని మృతి చెందడంతో ఆవేదనకు గురైన విద్యార్థిని తల్లి ఇందు తన కుమార్తె మృతికి కారణం పాఠశాలలోని ప్రధానోపాధ్యాయుడు గాయపరచడమే అంటూ టూ టౌన్ పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేశారు. విద్యార్థిని తల్లి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసిన పోలీసులు దర్యాప్తు చేపట్టారు.

జాతర నిర్వహణ ప్రాంతాల పరిశీలన

ప్రజాశక్తి -విజయపురం (నగరి) : పట్టణ పరిధిలో జాతర నిర్వహించే ప్రదేశాన్ని డీఎస్పీ సయ్యద్ అబ్దుల్ అజీజ్, సీఐ విక్రమ్, ట్రైనీ ఎస్ఐ తేజశ్విని పరిశీలించారు. బుధవారం గంగ జాతర కమిటీ సభ్యులతో పాటు గంగమ్మను సిద్ధం చేసే ప్రాంతం అక్కడి నుంచి ఊరేగింపుగా జాతర బండవద్ద ఏర్పాటుచేసే వేపాకు గుడిసెకు చేరే మార్గాలని ప్రత్యక్షంగా పరిశీలించారు. ఓరుగుంటాలమ్మ, దేశమ్మలు కొలువుతీరే ప్రాంతాలను, నిమజ్జనానికి గంగమ్మను తీసుకెళ్లే మార్గాలను, నిమజ్జనం చేసే ప్రాంతాన్ని పరిశీలించారు. జాతరకు అవసరమైన భద్రత ఏర్పాట్లు అందిస్తామని జాతర కమిటీ వారు పోలీసులకు పూర్తిస్థాయిలో సహకారం అందించాలన్నారు. ఈ కార్యక్రమంలో జాతర కమిటీ సభ్యులు జ్యోతిరెడ్డి, దయానిధి, కృష్ణారెడ్డి, శ్రీనివాసులు, ఇంద్రయ్య, జనార్ధన్, మహేష్ పాల్గొన్నారు.

చిత్తూరు మార్కెట్ కమిటీ ఛైర్మన్‌కు సన్మానం



ప్రజాశక్తి- యాదమరి: చిత్తూరు మార్కెట్ కమిటీ ఛైర్మన్ ఝాన్సీ వెంకటేష్ ను యాదమరి మండల టిడిపి నాయకులు ఘనంగా సత్కరించారు. బుధవారం మార్కెట్ కమిటీ ఛైర్మన్‌గా ప్రమాణ స్వీకారం చేసిన సందర్భంగా ఝాన్సీ వెంకటేష్ ను భారీ పూలమాలతో దుశ్శాలువా వేసి సత్కరించారు. ఈ కార్యక్రమంలో చిత్తూరు జిల్లా వడ్డెర సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షులు రవి, పూతలపట్టు నియోజకవర్గం బీసీ సెల్ కన్వీనర్ ధరణి, యాదమరి మండల యువత అధ్యక్షులు గుణశేఖర్, టిడిపి నాయకులు త్యాగరాజుల యాదవ్, మురళి పాల్గొన్నారు.

ఆదుకుంటున్న 'స్త్రీ శక్తి'

- ఛార్జీలకు, బస్ పాస్‌లకు డబ్బు వెతుక్కోవాల్సిన అవసరం లేదు..
- ఆనందంలో కళాశాల విద్యార్థినులు


ప్రజాశక్తి -వెదురుకుప్పం: ఉచిత బస్సు ప్రయాణం పథకం తమను ఎంతో ఆదుకుంటోందని గతంలో కళాశాలకు వెళ్లేందుకు బస్ పాస్‌ల కోసం డబ్బులు తల్లిదండ్రుల వద్ద వెతుక్కోవాల్సి వచ్చేదని, ఇప్పుడు అలాంటి బాధ లేకుండా కళాశాలలకు ధైర్యంగా వెళ్లి వస్తున్నామని కళాశాల విద్యార్థినులు ఆనందం వ్యక్తం చేస్తున్నారు.

ఛార్జీలకు వెతుక్కోవాల్సిన అవసరం లేదు..

స్త్రీ శక్తి పథకం ఎంతో ఉపయోగకరంగా వుందని కళాశాల వాపోతున్నారు. బస్సు ఛార్జీలకు ఇతరులపై ఆధారపడకుండా, చేతిలో పర్సును చూసుకోకుండా ధైర్యంగా బస్సు ఎక్కుతున్నామని కళాశాల విద్యార్థినులు పేర్కొంటున్నారు. గతంలో ప్రతినెలా స్టూడెంట్ బస్సు పాసు కట్టుకునే వాళ్లం. నిర్ణీత గడువు సమయం వచ్చిందంటే ఇంట్లో తల్లిదండ్రులను అడిగి పాస్‌కు ఛార్జీలు తీసుకునే వాళ్లం.. ఆ డబ్బులు లేక కొంతమంది తల్లిదండ్రులు ఇబ్బందులు ఎదుర్కొనేవారు. ఇప్పుడు ఆధార్ కార్డు చేతిలో పట్టుకుని కాలేజీకి వెళ్లి చదువులు ముగించుకుని సంతోషంగా ఆర్‌టిసి బస్సులో వచ్చేస్తున్నామని విద్యార్థినులు వాపోతున్నారు.

వెదురు కుప్పం మండలంలో 25 పంచాయతీలు వున్నాయి. ప్రతి గ్రామం నుంచి మహిళలు తిరుపతి, చిత్తూరు జిల్లాకు కుటుంబ పోషణ నిమిత్తం పట్టణాలకు వెళ్లివస్తుంటారు. వారు ఈ పథకం తమకు ఎంతో ఉపయోగకరంగా వుందని ఆనందం వ్యక్తం చేస్తున్నారు.

ప్రయోజనకరం..



మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం చాలా ఉపయోగకరంగా వుంది. చదువులకు బాగా ప్రయోజన కరంగా వుంది. గతంలో ఇంటి నుంచి చిత్తూరుకు వెళ్లాలంటే మధ్యాహ్నం లోపే, రావాలంటే మధ్యాహ్నం పైనే రావాల్సి వచ్చేది.. ఇలా స్టూడెంట్ పాస్‌కి నిబంధనలు ఉండేవి. ఇప్పుడు ప్రైవేట్ క్లాసులకు కూడా వెళ్లే వీలుంది. ఈ స్త్రీ శక్తి పథకం మా కాలేజీ విద్యార్థులకు ఎంతో ఉఎయోగకరంగా వుంది.

- కొత్తపల్లి జాయిన్, అపోలో మెడికల్ కాలేజీ, ద్వితీయ సంవత్సరం, చిత్తూరు.

ఛార్జీ ఖర్చులు ఆదా..



మా గ్రామం నుంచి నేను రోజు తిరుపతిలో ఓ ప్రైవేటు స్కూల్లో పనిచేస్తున్నాను. మా కుటుంబం నా పైనే ఆధారపడి జీవనం సాగిస్తోంది. కుటుంబ ఖర్చులకు నా జీతమే ఆధారం. నాకు ఇచ్చే జీవితంలో నాలుగు వేలు వరకు ఛార్జీలకు ఖర్చు అయ్యేది. ఇప్పుడు ఆ ఖర్చు మిగులుతోంది. మరో అవసరానికి ఉపయోగపడుతోంది.. చాలా మంచి పథకం.

- దుర్గ, ప్రయాణికురాలు, కేశవ కుప్పం, కార్వేటినగరం మండలం.

తాగునీటి సమస్యకు పరిష్కారం

ప్రజాశక్తి -రొంపిచర్ల : రొంపిచర్ల మండలం, మొటుమల్లెల పంచా యతీలోని బి చల్ల వాండ్ల పల్లి హరిజనవాడకు తాగునీటి సమస్య వుంది. విషయం తెలుసుకున్న టిడిపి పుంగనూరు నియోజకవర్గ ఇన్‌ఛార్జి చల్లా రామచంద్రారెడ్డి ఆధ్వర్యంలో ప్రభుత్వ నిధులతో గ్రామంలో టిడిపి నాయకులు, మాజీ ఎంపీటీసీ బి. అమర నాథ్ రెడ్డి బోరు వేయించారు. నీటి సమస్య సమస్య పరిష్కారమై నందుకు హర్షం వ్యక్తం చేశారు.